# మనుష్యుల్ని తినే చేపలు

-పి.ఎస్.నారాయణ

మా మామయ్య కూతురు పెళ్ళయితే గుంటూరుకు వెళ్ళాను-పల్నాడులో ఆదివారం మధ్యాహ్నం బయల్దేరి.

రాత్రి పదిగంటల ముప్ఫయి నిముషాలకు లగ్నం. ఆ తరువాత డిన్నర్ అంటే ఎంతమంది ఉంటారు, తింటారు-అన్నది ప్రశ్నార్థకమవ్వటంతో మామామయ్య ఓ పని చేశాడు. ఏడు గంటలకే రిసెప్షన్ అన్నాడు. స్టేజీమీద రెండు కుర్చీలు వేసి పెళ్ళికొడుకుని, పెళ్ళికూతుర్ని కూర్చోబెట్టాడు.

పెద్దవాళ్ళలో ఒకళ్ళిద్దరు మూలిగారు గూడా-పెళ్ళికాకుండానే ఈ అపభ్రంశపు పనేమిటన్నట్లుగా. అయినా ఆయన పట్టించుకోలేదు-ఈరోజుల్లో అది మామూలేవే అంటూ!

మా మామయ్య ఉద్యోగరీత్యా మంచి పొజిషన్లో వున్నాడు. ఆపైన మా అత్తయ్య గూడా ఓ పేరున్న కాలేజీలో లెక్చరరు. పెళ్ళికొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. పెళ్ళికూతురు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తున్నది. చలాకీపిల్ల.

నేను రైలు దిగి వెళ్ళేటప్పటికే కళ్యాణమంటపం అందరి వైపు అతిథులతో కళకళలాడిపోతోంది. మా వాళ్ళున్న గదిలోకి వెళ్ళి మా అత్తయ్యను, బంధువులను పలకరించి, మొఖం కడుక్కొని ఫ్రెష్ అప్ అయి తిరిగి హాల్లోకి ఓ అరగంటలో వచ్చేశాను.

అప్పటికే అక్కడవున్నాడు ఆనందమూర్తి. అతడు వచ్చాడూ అంటే సందడికి తక్కువేమున్నది. మంచి మాటకారి, స్టేజి నటుడు కూడా. సినిమాలల్లో ఒకటి రెండు చిన్న చిన్న వేషాలు వేసినా నిలదొక్కుకోలేక పోయాడు.

అతడుమాకు దూరపుబంధువే. అసలు అతడికి పరిచయస్థుడు కానివాడెవడు. అతడితో ఓ అయిదు నిముషాలు మాట్లాడితే చాలు-చుట్టరికం కలిపేసి అన్నయ్యనో, బాబాయనో చేసేస్తాడు. చాలా కలివిడి మనిషి. నోరు ఒక్కక్షణం కూడా మూతపడదు.

గ్లాస్కో ధోవతి మీద సిల్కు లాల్చీ-కట్ బనీను కనబడేలా వేసుకొని-మంచి బ్రాండు పొడుగాటి సిగిరెట్టును ముట్టించి-కారాకిళ్ళీ సువాసనలతోబాటు ఆ పొగను గూడా పీల్చేస్తూ-చిటికెలు వేస్తున్నట్లుగా సిగిరెట్టు నుసిని రాలుస్తూ-అదో సొగసుతో ఎంతటి వాడినైనా కనీసం ఒక్కక్షణమైనా చూపు తనమీద పడేలా చూసుకుంటాడు! ఏ ఫంక్షన్‌కయినా స్పెషల్ ఎట్రాక్షనయి కూర్చుంటాడు!

గమ్మత్తేమిటంటే-అందరూ అతడి మాటలు విని ఆనందిస్తారేగాని-అంతగా అతిగా దగ్గరయి రాసుకు పూసుకు తిరగరు-కారణం అతడు సకల గుణాభిరాముడవ్వటమే!

అవకాశం దొరకాలేగాని గొంతువరకు త్రాగేస్తాడు. అదీ ఇదీ అనేం కాదు-కావాలనుకున్నదాన్ని ఎవరు ఏమనుకున్నా తినేస్తాడు. ఎవరైనా ఓరకంట చూచి కొంగు విదిలిస్తే- ఓ చూపు చూడకుండా వదిలిపెట్టనూ వదిలిపెట్టడు!

నన్ను చూస్తూనే లేచి నిలబడి, ''రండి బాబాయ్..ఇంత ఆలశ్యమా!'' అంటూ చేయి కలిపాడు.

నేను నవ్వుతూ ''కులాసానా?'' అంటూ అతడి పక్కగా ఎవరో ఖాళీచేసిన కుర్చీలో కూలబడ్డాను.

మామూలుగానే అతడి చుట్టూ జనం. అతడి మాటలు వింటూ నవ్వుకుంటూ ఆసక్తిగా కూర్చున్నారు.

ఇంకా డైనింగ్ హాల్లోనుంచి పిలుపురాలేదు అతిథులకి.

ఒంటరిగాను, జంటలుగాను స్టేజి ఎక్కుతున్నారు వచ్చిన వాళ్ళంతా. చేతిలోని బహుమానాలను వధూవరులికిస్తూ అక్షింతలు చల్లి అభినందనలు చెప్పివస్తున్నారు.

సరిగ్గా ఆ సమయంలోనే-

ఆనందమూర్తి కళ్ళు కాంతివంతం చేసుకొని ముందుకు చూసి నవ్వుతూ, ''ఈ పాపను ఇంతకుముందు నేనెక్కడో చూసినట్లున్నదే!'' అన్నాడు నలుగురు వంకా ఒకసారి గర్వంగా చూస్తూ.

ఎవరా అన్నట్లుగా నేను తలెత్తి ముందుకు చూచాను-స్టేజిక్రిందగా ఓ మెరుపు మెరుస్తున్నది. నీలం రంగు కంచిపట్టు చీరెకట్టుకున్నది. నడుముకు బంగారు వడ్డాణం పెట్టుకున్నది. మెళ్ళో మూడు వరసల చంద్రహారం వేసుకున్నది. కుడిచేతికి కట్టివంకీ..జుట్టు చుట్ట చుట్టి బారెడు మల్లెచెండు పెట్టుకున్నది. చుట్టమీద వెడల్పాటి జడబిళ్ళ..చెవులకు చెంపస్వరాలు. రంగు తక్కువైనా తళతళా మెరిసిపోతున్నది.

అటు సన్నమూ, లావుగాకుండా మధ్యస్థంగా వున్నది. అయిదడుగుల మూడంగుళాలపైగా వుండి షోకేసులో బొమ్మలా వున్నది.

-ఎవరోగాని- ఒకసారి చూస్తే మరోసారి చూడాలనిపించేలా అందంగా వున్నది.

నేను ఆలా చూస్తుండగానే-ఆనందమూర్తి వెనగ్గా కూర్చున్న ఓ పెద్దమనిషి లేచి వడివడిగా అడుగులేసుకుంటూ అటువైపుకెళ్ళాడు!

★★★

మామయ్య మా వైపునకు వస్తూ ''లేవండిరా సత్యం! భోజనాలు రెడీ!'' అన్నాడు.

''ఆరేయ్ ఆనందమూర్తీ! నీ అభిమానులందరినీ కడుపునిండా భోజనం చేయనీమ్ ముందు..ఆ తరువాత నీ యిష్టం..ఎంత సేపైనా ఖబుర్లు చెపుకోవచ్చు!''

''అదిగాదు బావగారూ! ఏ పెళ్ళి భోజనంలోనైనా ఏమున్నది గర్వకారణం..బిరియానీ..ఆలూకూర్మా...బగారాబైంగన్..కాస్టికం..ఉల్లిపాయల పెరుగుపచ్చడి..బజ్జీలు..లడ్లు..''

మామయ్య ముసిముసి నవ్వులతో ముందుకెళ్ళిబోయాడు.

''నా ఖబుర్లు అంతకంటే పసందుగాను..అప్పుడే తీసిన వేడివేడి పచ్చిమెరపకాయ బజ్జీల్లా వుంటాయి!'' అంటూ ఓ చిరునవ్వును గీరగా విదిలించేసి, ''లేవండయ్యా లేవండి! మా బావగారు మళ్ళీ ఇటు వచ్చారూ అంటే నా దుమ్ము దులిపేస్తారు!'' అంటూ డైనింగ్ హాలు వైపునకు బయల్దేరాడు.

''ఫ్రెండ్సూ! ఇదుగో చూడండి..భోజనం, తాంబూల చర్వణం అయిం.తరువాత ఆరునెలల క్రితం విజయవాడ రైల్వేస్టేషన్లో ఓ పాప నాకెలా రోకలా ఋచ్చింది చెబుతాను..మిస్సవ్వకండి!''

నేను చిన్నగా నవ్వుతూ ఆనందమూర్తిని అనుసరించాను.

ప్లేట్ల దగ్గరే పెద్ద క్యూ వున్నది. ఓ పక్కగా నిలబడ్డాం యిద్దరం.

''ఇదుగో మాష్టారూ! మీరెప్పుడైనా ఇంతకుముందు గుంటూరు వచ్చారా?'' అన్నాడు మాదగ్గరకు వస్తూ ఒకాయన హడావుడిగా.

''అసలు మీదేవూరు?''

నిశితంగా చూచాను. ''అవును! ఇందాక మా వెనుకనే కూర్చొని ఆనందమూర్తి ఖబుర్లు వింటున్న అతనే అతను..మధ్యలో లేచి వెళ్ళిపోయాడు గూడా!''

ఆనందమూర్తి పెద్దగా నవ్వాడు..''అదేంటండి బాబోయ్! నేను గుంటూరు రాకపోవడమేమిటి..నెలకోసారన్నా వస్తుంటాను.మాది పక్కన మంగళగిరేలేండి! అవునూ-మీ పేరు?''

''కేశవరావు!'' ఆయన ఆ మాట చెబుతూనే సీరియస్గా మళ్ళీ బయటకు వెళ్ళిపోయాడు.

''ఆనందమూర్తీ పద! క్యూలో నిలబడి ప్లేటు తీసు

కుంటే ఓ అరగంటలోనైనా బయట పడతాం..లేదా మనమిక్కడే వుంటాం..క్యూ ఎప్పుడూ అంతే వుంటుంది!''

''అలాగే బాబాయ్! పద''

యిద్దరం క్యూలో నిలబడ్డాం చేతుల్లో ప్లేట్లలో.

''పిల్లలేం చేస్తున్నారు?''

''వాళ్ళకేం..జీవితంలో సెటిల్ అయిపోయి నట్లే..పెద్దోడు హార్మోనియం వాయిస్తాడు..చిన్నవాడు మృదంగం..ఎలా లేదన్నా నెలకు యిరవై

''అదేంటండి బాబోయ్! బ్రాడీపేట తెలియకపోవడ మేమిటి..నేనెప్పుడొచ్చినా అక్కడేగా దిగేది!''

ఆనందమూర్తి మాట వింటూనే కేశవరావు హడావుడిగా వెళ్ళిపోయాడు. అక్కడనుంచి కళ్యాణమండపం వైపునకు.

''ఇదుగో బాబాయ్! ఈ అవతారాన్ని చూస్తుంటే నాకేదో వలవేస్తున్నట్లనిపిస్తున్నది..ఏ కొడుకునో, కూతుర్నో తీసుకువచ్చి సినిమాలల్లో జేర్చేయమనడు గదా!'' అన్నాడు గూడలెగరేస్తూ ఆనందమూర్తి.




ప్రోగ్రాంలయినా వుంటాయి!''

నాకు అతడి మాటలు చాలా విచిత్రంగా తోచినాయి.

''చదువుకోలేదా?''

''నువ్వు భలేవాడివి బాబాయ్! చదువు లేకపోతే ఈ రోజుల్లో బ్రతక గలుగుతారా? ఇద్దరూ డిగ్రీ పూర్తి చేశారు..రేపోమాపో మెడ్రాసులో వేద్దామనుకుంటు న్నాను..ఏ ఇళయరాజా దగ్గరో..కీరవాణి దగ్గరో పడేశాన నుకో..సంవత్సరం తిరిగేటప్పటికల్లా వీళ్ళు వాళ్లను మించి పోరూ!'' అన్నాడు ధీమాగా.

కేశవరావు హడావుడిగా వచ్చాడు.

''ఇదుగో మాష్టారూ! మీకు బ్రాడీపేట తెలుసా అండీ!'' అన్నాడు ఆనందమూర్తి పక్కగా నిలబడి గుసగు సలాడుతున్నట్లుగా.

**కేశవరావు పులిలా ముందుకు దూకుతుంటే- కబేళాకు తీసుకు వెళుతున్న మేకలా వున్నది ఆమె నడక. వాళ్ళ పక్కగా మామయ్య చిరాగ్గా- ఇంకా అతడికేదో సంజాయిషీ యిస్తున్నట్లుగా వేడికోలు మాటలు..కేశవరావు అక్కడ ఆగి వున్న ఆటోలోకి ఆమెను ఒక్కతోపు తోశాడు.**

నేను నవ్వేసి ఊరుకున్నాను-నాకూ కేశవరావు ప్రవర్తన వింతగానే కనిపిస్తున్నది.

మా ముందు అందరూ అయిపోయారు-తల తిప్పి వెనక్కు చూస్తే ఓ పదిమంది కనబడ్డారు.

ప్లేటు చూస్తే ముందుగా స్వీటు పెట్టారు. ఆ తరువాత బజ్జీపెట్టారు. కాస్త బిరియానీ పెట్టారు...అంతా మసాలా మయం..ఆపైన ఉల్లిపాయలు, కొంతమేరకు వేసిన పెరుగుపచ్చడి.

ఈ బఫేతో వచ్చిన చిక్కే ఇది..సిగ్గుపడేవాడు కాలే కడుపుతో బయటకు పోవాల్సిందే..లేదా ప్లేటు పట్టుకొని ఇంత పడేయండి బాబూ అంటు ప్రతి అయిటమ్ దగ్గర నిలబడుతూ ముందుకు పోవాలి!

నావెనుక ఆనందమూర్తి వున్నాడు. ''వెయ్యవయ్యా

వెయ్యి..ఇంకో రెండు లడ్లు పడేయ్..నేనొక్క లడ్డే తింటే మా బావగారు తిట్టిపోస్తారు.వెధవతిండి ఏవిట్రా తిండి..రోగిష్టి మారి వాడిలా అని..ఏవిటి ఇంతకీ ఐస్‌క్రీం క్వాలిటీ దేనా..లేక లోకల్ బ్రాండా..అవునూ మీ క్యాటరర్ పేరేమిటి..ఏవీలేదు..అతగాడి ప్రిపరేషన్స్ ఇంతకుముందు ఎప్పుడైనా రుచిచూచావా అని! పెట్టు ఇంకాస్త బిర్యానీ పెట్టు..''

నేను ముందుకు వెళ్ళి ఓ పక్కగా ఖాళీ చోటు చూసుకు నిలబడ్డాను. వెనక్కి వచ్చాడు ఆనందమూర్తి.

''ఇదుగో..నేనొకటి చెబుతాను వింటావా బాబాయ్..జీవితంలో గుర్తుంచుకోదగ్గది. ఈ క్యాటరింగ్ వాళ్ళదగ్గర వున్నది చూచావూ..మన మేమీ మొఖమాట పడగూడదు..లేదూ-అలా పడ్డామో..నష్టపోయేది మనవాళ్ళే..ఒక లడ్డు తిన్నా..రెండులడ్లు తిన్నా ప్లేటు రేటులో మార్పు వుండదుగదా..ఎందుకు ఫుల్‌మనీ ఇచ్చి..ఆఫ్ ఫుడ్ తినాలి మనం..ఏవంటావ్!''

''ఇదుగో మాష్టారూ! మీరు ఆరోలైను పదహారో అడ్డ రోడ్డుకు ఎప్పుడైనా వచ్చారా?'' నేను ఉలిక్కిపడి తలతిప్పాను-ఆనందమూర్తి ఎదురుగ్గా కేశవరావు నిలబడి వున్నాడు!

''అదేంటండి బాబోయ్!..నేనెప్పుడొచ్చినా ఆ వీధిలోనే గదండీ వుండేది!''

ఆయన చరచరా నడుచుకుంటూ జనంలో కలిసిపోయాడు.

''ఇతగాడు నాకేదో పెద్ద పిటింగే వేసేట్టున్నాడు..ఎంత పెద్ద డైరెక్టర్‌కు రికమండ్ చేయమంటాడో ఏవిటో..నాకయితే తెలుసుననుకో ఓ అరడజను మంది దాకా!'' ఆనందమూర్తి అన్నాడు కళ్ళు చికిలించి కేశవరావు వెళ్ళిన వైపునకే చూస్తూ.

ఒక్కక్షణమాగి, ''ఇంతకీ, ఈయన కొడుకునా...కూతురునా ఆ రంగంలోకి దించుతున్నది?'' అన్నాడు నవ్వి నావంక చూస్తూ కన్నుగీటి.

''నాకు ఆయన ఎవ్వరో కూడా తెలియదు!'' అన్నాను నవ్వుతూ నేను.

''ఈ క్యాటరర్ బాబూ బాగా చేశాడు బాబాయ్! ఆలూ కూర్మా! ఫస్ట్‌క్లాస్..బిర్యానీతో కలిపి తింటుంటే స్వర్గానికి అరంగుళం క్రిందగా తిరుగుతున్నట్లున్నది! ...ఏవిటీ నీ ప్లేటు ఖాళీ అయింది-ఇంకాస్త వేయించుకోస్తావా ఏవిటి?''

''బాబూ! ఆ మసాలాలు నేను తినలేను గాని..నన్ను వదిలేసి నువ్వు లాగించు!''

''వెనుకటికి నీలాంటివాడే ఒకడు ఓ బారసాల ఫంక్షన్‌లో తగిలాడు..పార్టీ నా ఫైవ్ స్టార్ హోటల్లో..ఇస్తున్నదా ఓ ఇండస్ట్రియలిస్ట్..''




''చూడండి మాస్టారు! మీకు సీతారామాంజనేయ అయోధ్య కళ్యాణ చక్రవర్తిగారిల్లు తెలుసా?'' కేశవరావు హడావుడిగా రొప్పుకుంటూ వచ్చి ఆనందమూర్తి ఎదురుగ్గా అతడినే సూటిగా చూస్తూ నిలబడి అడుగుతున్నాడు.


''అదేంటండి బాబోయ్! ఆ యిల్లు తెలియక పోవటమేమిటి?..నేనెప్పుడొచ్చినా అక్కడే గదా దిగేది..ఆయన నాకు వేలు విడిచిన మేనమామ!'' అన్నాడు నోరంత తెరిచి నవ్వుతూ..

''మీకు తెలుసా ఆయన?''

''ఆయనది మా పక్క ఇల్లే!'' విసురుగా అని వెళ్ళిపోయాడు కేశవరావు మళ్ళీ జనంలోకి. ఎందుకో ఆయన ఆమాట అంటున్నప్పుడు కళ్ళల్లో నుంచి నిప్పులు కురిపిస్తున్నాడు. ముక్కుల్లోనుంచి ఆవిర్లు విరజిమ్ముతున్నాడు. ఆయన ప్రవర్తనను చూస్తూ చేతిలో ప్లేటును అలాగే పట్టుకొని బొమ్మలా నిలబడిపోయాను నేను.

ఆయన ఆనందమూర్తిని మాటమాటకూ పిల్చి ప్రశ్నలతో ఎందుకు వేధిస్తున్నాడో నాకు అర్థం కాలేదు.

ఆయన అటు వెళ్ళగానే, ''సరి! ఇక ఈయనగారు మామయ్యను నామీదకు ఉసి గొల్పుతాడన్నమాట..ఆయన రికమండ్ చేస్తే ఇక నేను కాదనేదేమున్నది...ఓ పదిరోజులు మెడ్రాస్‌లో మకాం పెట్టేసి ఎట్లాగైనా ఈయనగారి క్యాండిడేట్‌కు స్క్రీన్ టెస్ట్ చేయించి..మెయిన్‌రోల్లో, సెకండ్‌రోల్లో ఇప్పించిగాని




తిరిగి రాలేనన్నమాట..కానీయ్..ఎవరి అదృష్టం ఎలా వున్నదో..ఈనాటి ఎక్‌స్ట్రానే రేపటి హీరోయిన్ అయినా అవ్వవచ్చు!'' అన్నాడు గూడలెగరేస్తూ.

''ఇంతవరకూ మీరు ఎన్ని సినిమాలల్లో వేశారు!''

ఆయన పెద్దగా నవ్వాడు. ''అదో వాల్మీకి రామాయణమంత పెద్ద గాథ..మొత్తం ముప్ఫయి ఆరు సినిమాలల్లో బుక్కయ్యాను..నాకు వాళ్ళు నచ్చక నేను పది వదిలేశాను..నేను నచ్చక వాళ్ళో పది లాగించేశారు..షూటింగ్ అయిన సినిమాల్లో సగం కత్తిరింపుల్లో నా పాత్రపోయింది...రెండుమూడు నేనున్నవి రిలీజయినా..అందులో నాపూర్తి సామర్థ్యాన్ని చూసే అదృష్టం ప్రేక్షకులకు లేకుండా పోయింది! ఏతావాతా నేను చెప్పేదేవిటంటే బాబాయ్..అదో మాయా ప్రపంచం..మనం నటించిన ప్రతిసీనూ రిలీజయ్యే నాటికి దాంట్లో ఉంటుందనుకోవటం ఓ మిథ్య!''

భోజనాలయినాయి. తలుపుదగ్గర ప్లేట్లో పెట్టివుంచిన కిళ్ళీలను తీసుకున్నాం.

''తాంబూల చర్వణం తరువాత ధూమపానంలోని అందం పెళ్ళివారికి తెలిసినట్లు లేదు..సిగిరెట్టెక్కడ?'' అంటూ చిరాకుపడుతున్నట్లుగా మొఖం పెట్టి, ''నాదగ్గర ఉన్నయ్యనుకో..నువ్వు కూడా ఒకటి ముట్టిస్తావేమిటి బాబాయ్!'' అన్నాడు డైనింగ్ హాల్లో నుంచి బయటకు వస్తూ ఆనందమూర్తి.

అప్పుడు చూచాను కేశవరావును మళ్ళీ.

చాలా విసురుగా తనవెవరో మోసం చేసి పోరాటంలోకి బలవంతాన లాగినట్లుగా ఎగిరెగిరి పడుతున్నాడు. ఎవర్నో బాగా తన్నినందుకు సాక్ష్యంగా పొడుగు చేతుల చొక్కాను పైకి మడిచాడు. ఇంకా మనిషిలో కసి తీర లేదన్నట్లుగా ఊగిపోతూనే వున్నాడు. కోపంతో పళ్ళు ఎక్కడ ఊడి క్రింద పడిపోతయ్యో అన్నట్లుగా పెదిమలు బిగపట్టి కరకరలాడిస్తూనే వున్నాడు. యుద్ధమయిన తరువాత చచ్చిన శవాలమీదగా నడుస్తున్నట్లుగా అడుగులు దూరదూరంగా వేస్తున్నాడు.

ఆయన వెనగ్గా ఆమె-అరగంట క్రితం స్టేజీ పక్కగా కనబడ్డ తళుక్కు-ఓడిపోయి బందీ అయిన ఖయిదీలా-తల వంచుకు అడుగులు వేస్తున్నది. శరీరానికి తగిలిన దెబ్బలు ఎక్కడ బయటకు కనబడతయ్యోనన్నట్లుగా ఆ బరువైన నీలం రంగు కంచి పట్టు చీరెను వళ్ళంతా మెడ వరకూ చుట్టుకున్నది. పోరాడి పోరాడి ఓడిపోయినట్లుగా జుట్టంతా రేగి పీచుల్లా లేచి మొఖం మీద పడుతూ అసహ్యంగా వున్నది. ఏదో భయంకర వలయంలో చిక్కుకున్నట్లుగా వణికిపోతూ తడబడే

అడుగులతో ముందుకు నడుస్తున్నది. ఆమె బాగా ఏడ్చింది అన్నట్లుగా మొఖమంతా తడిసి కళ్ళక్రిందగా చారలు స్పష్టంగా కనబడుతున్నాయి.

కేశవరావు పులిలా ముందుకు దూకుతుంటే- కబేళాకు తీసుకు వెళుతున్న మేకలా వున్నది ఆమె నడక.

వాళ్ళ పక్కగా మామయ్య చిరాగ్గా- ఇంకా అతడికేదో సంజాయిషీ యిస్తున్నట్లుగా వేడికోలు మాటలు..

కేశవరావు అక్కడ ఆగివున్న ఆటోలోకి ఆమెను ఒక్కతోపుతోశాడు. ఆమె వెనగ్గా అతడెక్కి ''పోనీయ్'' అన్నాడు అరుస్తున్నట్లుగా.

నేను వెనగ్గా వెళ్ళి, ''ఏమైంది మామయ్యా!'' అన్నాను- వెళ్ళిపోతున్న ఆటోవంక వింతగా చూస్తూ..


''ఏడీ..ఆ ఆనందమూర్తి ఎక్కడ?'' అన్నాడు కరుస్తున్నట్లుగా మామయ్య ముందుకు దూకుతూ.

నావెనగ్గానే వున్నాడు ఆనందమూర్తి!

నేను మామయ్య చేతిని- ఆయనలోని ఆవేశాన్ని అదుపు చేస్తున్నట్లుగా- పట్టుకొని, ''ఏం జరిగింది?'' అన్నాను మరోసారి.

''ఆనందమూర్తి ఆవిడ గురించి ఏమన్నా అన్నాడా..ఏదో వాగేవుంటాడు..నోటిదూలతో అవాకులు చెవాకులూ పేలుతుంటాడు గదా ఊరికినే...ఆ కేశవరావుగాడు అసలే ఓ పెద్ద అనుమానపు పక్షి..శాడిస్టు..ఆఫీసుకు వెళుతూ ఇంట్లో పెళ్ళాన్ని పెట్టి తలుపులన్నిటికీ బయట తాళాలు వేసి వెళ్ళే వెధవ..అరగంటబట్టీ ఆ అమాయకపుదాన్ని చితకతంతున్నాడు..ఆనందమూర్తికీ నీకూ సంబంధమేమిటంటూ!''

వెనక్కు తిరిగి చటుక్కున ఆనందమూర్తి మొఖంలోకి చూచాను. అతడి మొఖం నల్లబడిపోయి వున్నది. అతడి




పెదిమలు భయంతోనూ, అవమానంతోనూ వణికిపోతున్నాయి!

క్షణంలో నాకు- భోజనాలకు వెళ్ళేముందు మంటపంలో జరిగిన సంగతి గుర్తుకు వచ్చింది. ఆనందమూర్తి స్టేజీ క్రిందగా ఆ అమ్మాయిని చూస్తూ, 'ఈ పాపను నేనెక్కడో ఇంతకు ముందు చూచినట్లున్నదే అని అనటం- కేశవరావులేచి అటుగా విసవిసా వెళ్ళటం..

నేను విస్తుపోయాను- అతగాడు ఆనందమూర్తి మాటలను అంత సీరియస్‌గా తీసుకొని ఓ సీను క్రియేట్ చేస్తాడని నేను ఊహించలేదు!'

మామయ్య కంఠం పెంచాడు. ''ఏం చేస్తారో తెలియదు...నువ్వు ఆనందమూర్తి..అదుగో పుండరీకాక్షుడు గూడా వస్తున్నాడు- ఆ పక్కిగాడికి మంచి స్నేహితుడు- ముగ్గురూ వెళ్ళి వాడిని ఎలా అనునయిస్తారో..వెళ్ళండి..వెంటనే వెళ్ళండి..ఆ అమ్మాయిని ఇంకా కొట్టి చంపకుండా చూడండి!''

ముగ్గురం వెంటనే మరో ఆటో ఎక్కేశాం.

మా ముగ్గురి మధ్య మాటల్లేవు. గుండెల్లోమాత్రం లావా కుతకుత లాడిపోతున్నది.

ఆటో గుడ్లగూబ వికృతంగా అరుస్తున్నట్లుగా మ్రోత చేసుకుంటూ గుంటల్లో పడుతూ లేస్తూ వెళుతున్నది.

''ఎక్కడ వాళ్ళిల్లు?'' నేనే మొట్టమొదటిసారిగా నోరు తెరిచి పుండరీకాక్షుణ్ణి అడిగాను.

''బ్రాడీపేట చివర్లో!''

నేను మాట్లాడటం ఆసరాగా తీసుకొని ఆనందమూర్తి నోరుతెరిచాడు. ''నేనేమన్నా తప్పుమాట్లాడానా బాబాయ్!'' అతడి కంఠం వణుకుతున్నది. నా మోకాలిమీద పడ్డ అతడి చేయి వణకటం నాకు స్పష్టంగా తెలుస్తున్నది.

ఒక వరసా వాయీ లేకుండా అర్థం పర్థం లేని ఖబుర్లు చెబుతుండే అతడికి ఎప్పుడు ఏవన్నదీ ఏం గుర్తుంటుంది. అందునా అతడి చుట్టూ నలుగురు జేరి అతడి మాటలకు నవ్వుతుంటే మరింత రెచ్చిపోతాడు!

అతడి మొఖంలోకి చూచాను చికాగ్గా.

''నేను వెధవనే కాదనను..చెడిన ఆడవాళ్ళ దరిచేరిన మాట వాస్తవమేగాని నా అంతగా నేను ఏ ఆడదాన్ని ఇంత వరకూ రంగంలోకి దించలేదు..చెడగొట్టలేదు..కేశవరావు గారు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నట్లున్నారు!'' ఆ మసక వెలుగులోగూడా నాకు స్పష్టంగా కనబడింది అతడి కంటి వెంట నీరు తిరగటం...

అతడి కంఠం దిగులుతోనూ, అవమానంతోనూ, జరిగిన సంఘటనకు భయంతోనూ తడిసిముద్దవుతున్నది.

పిల్లచేపను పెద్దచేప మ్రింగివేసినట్లుగా ఆనందమూర్తి పిచ్చివాగుడుని కేశవరావులోని రాక్షసుడు మ్రింగివేయగా-

నేను...జాలిగా ఆనందమూర్తినే చూస్తూ వుండిపోయాను- ఆటో కేశవరావు ఇంటిముందు ఆగేటంతవరకూ!

★

# ఇంద్రధనుస్సు

వర్షం కురిసిన తరువాత మనం బయటకు వెళితే ఆకాశంలో దూరంగా ఏడురంగులు కలిగిన చారలు వంగి కనబడతాయి. దీనినే 'ఇంద్రధనుస్సు' అంటారు. 'హరివిల్లు' అని కూడా అంటారు.

ఇది ఎలా ఏర్పడుతుందంటే మనకి తెల్లగా కనబడే సూర్యకిరణాలలో ఏడు రంగులు ఉంటాయి. ఈ రంగుల విభజనను స్పెక్ట్రం అంటారు. వర్షం కురిసిన తర్వాత వాతావరణం చిన్న చిన్న నీటి బిందువులతో నిండి వుంటుంది. ఈ బిందువులలో సూర్యుని తెల్లని కాంతి కిరణాలు ప్రవేశించగానే అందులో వున్న ఏడురంగులు విడిపోతాయి.

ఈ నీటి బిందువులు 'పట్టకములు' (గ్లాస్) లాగా పని చేస్తాయి. ప్రిజం (పట్టకములు) తెల్లని కాంతిని ఏడురంగులుగా విభజించినట్లే, ఈ బిందువులు కూడా ఏడురంగులను విడదీస్తాయి.

సూర్యకాంతిని ఏడురంగులుగా విడదీయుటను 'వర్ణ విశ్లేషణము' అంటారు. నీటి బిందువులు వెనుకవైపు నుండి పూర్తిగా పరావర్తనం చెంది రంగులుగా బయటకు వస్తాయి. ఈ రంగుల కిరణాలు మన కంటి మీద పడితే అవి ధనుస్సు ఆకారంలో కనబడుతుంది. సూర్యుడు గుండ్రంగా వున్నాడు కాబట్టి ఇంద్రధనుస్సు కూడా గుండ్రంగా కనబడుతుంది.

ఇంద్రధనుస్సులో ఏడురంగులలో పైన మొదటి రంగు ఎరుపు కింద ఊదా రంగు ఉంటాయి. మిగతా రంగులు మధ్య ఉంటాయి.

1.వయొలెట్ ( ), 2.ఇండిగో (ని), 3.బ్లూ (అ), 4.గ్రీన్ (ది), 5.ఎల్లో(కూ), 6.ఆరెంజ్ ( ), 7.రెడ్ ( ). వీటి మొదటి ఇంగ్లీష్ లెటర్‌ను కలిపితే సెఆదిక్లా అవుతుంది.

నీటిబిందువులలో రెండుసార్లు పరావర్తనం చెందిన కిరణాలవల్ల ఏర్పడే ఇంద్రధనుస్సు స్పష్టంగా ఉండదు.

దీనిలో రంగుల వరస క్రమం మామూలు ఇంద్రధనుస్సుకు వ్యతిరేకంగా ఉంటుంది. అంటే ముందు పైన ఊదారంగు, ఆఖర్న ఎరుపు రంగు ఉంటుంది.

వర్షం కురిసిన తర్వాత ఎండ వస్తేనే ఇంద్రధనుస్సు కనబడుతుంది. మనకు ఇంద్రధనుస్సు కనబడాలంటే సూర్యుడు మన వెనుక వుండి మన ముందు నీటి తుంపరలు ఉండాలి.

–నాగేంద్రకుమార్ బోణం